క్లుప్తంగా

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



పెన్షనర్లతో మాట్లాడుతున్న నైరుతిరెడ్డి, నిశితరెడ్డి

గుంతకల్లు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని గెలిపించుకుందామని ఎమ్మెల్యే కుమార్తెలు నైరుతిరెడ్డి (మున్సిపల్ చైర్‌పర్సన్), నిశితరెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని రైల్వే పెన్షనర్స్ కార్యాలయంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గుంతకల్లు డివిజన్ ప్రధాన కార్యదర్శి వీ.సుంకప్ప వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధికి వైవీఆర్ చేపట్టిన కార్యక్రమాలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీని ఆదరించి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మూర్తి, నాయకులు సత్య, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి



చెర్లోపల్లిలో ప్రచారంచేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

తాడిపత్రిరూరల్/పెద్దపప్పూరు: తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డులో శనివారం ఎమ్మెల్యే తనయుడు సాయిప్రతాప్‌రెడ్డి పర్యటించారు. ప్రజలకు కలుసుకొని వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే ఆయన పెద్దపప్పూరు మండలంలోని చెర్లోపల్లిలో విస్తృతప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామి రెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్ రెడ్డి, మాజీఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సర్పంచు రామేశ్వర్‌రెడ్డి, నాయకులు నామనాంకపల్లి రఘునాథరెడ్డి, చాగల్లు సూరి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల ద్రోహి జేసీ



విలేకరులతో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

తాడిపత్రి రూరల్: జేసీ ప్రభాకర్‌రెడ్డి మైనార్టీలకు ద్రోహం చేశాడని వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబా మండిపడ్డారు. పట్టణంలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ జేసీ కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించడానికి మైనార్టీలందరూ ఏకమయ్యారన్నారు. అధికారం ఉన్నప్పుడు పట్టణంలోని సయ్యద్ మస్తాన్‌వలి దర్గా స్థలంలో కెనరా బ్యాంకును కట్టించాడన్నారు. పాత ఈద్గా మైదానం వద్ద మరుగుదొడ్లను నిర్మించి తన అనుచరుడికి అదాయం సమకూర్చాడన్నారు. సిద్దిబాష దర్గా మీనార్‌ను అధికార మదంతో ముస్లిం పెద్దలను సంప్రదించకుడా పడకొట్టించాడన్నారు. కబర్‌స్థాన్‌కు ఇరువైపులా కట్టించిన షాపు రూంలను తన అనుచరులకు అద్దెలను ఇప్పించాడన్నారు. సమీపంలోని స్థలం కూడా కబ్జా చేయించాడని ఆరోపించారు. పాత కూరగాయల మార్కెట్ వద్ద షాదీఖానాను పూర్తిచేయలేదన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వల్ల మైనార్టీలు అభివృద్ధి చెందుతున్నారన్నారు. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి హయాంలో ప్రజలందరూ ప్రశాంత జీవనం గడుపుతున్నామని మైనార్టీ నాయకులు తెలిపారు.

సన్మానం



డాక్టర్ అనిల్‌ను సన్మానిస్తున్న మంత్రి

తాడిపత్రిరూరల్: రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ వెంకట అనిల్ కుమార్‌రెడ్డిని శనివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శాలువా కప్పి సన్మానించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు తిరుపతికి వెళ్లి మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పనిచేయాలని మంత్రి సూచించారని ఆయన తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు బ్రహ్మరథం

- భారీ జన సందోహం నడుమ ప్రచారానికి శ్రీకారం
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘన స్వాగతం



భారీ జనసందోహం మధ్య ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ



ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు

బుక్కరాయసముద్రం: శింగనమల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా శనివారం బీకేఎస్ మండలంలోని నీలంపల్లి నుంచి భారీ జన సందోహం మధ్య వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ, ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రమేష్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, ఏపీ నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల హాజరయ్యారు. ముందుగా నీలాంపల్లిలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ప్రజలు, పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. తొలి రోజు ఎన్నికల ప్రచారం కావడంతో శింగనమల నియోజక వర్గం నుంచి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి అభ్యర్థులకు మద్దతుగా పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో నాగలింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇంటింటా అపూర్వ స్వాగతం

నీలంపల్లి, పాత చెదుల్ల, కొత్త చెదుల్ల, రోటరీపురం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటా అపూర్వ స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? అంటూ అడిగారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సమాధానమిచ్చారు. సీఎం జగన్ చేసిన మేలు గుర్తించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ప్రజలను కోరారు. ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు చేసి మరోసారి జగనన్నను సీఎం చేసుకుందామన్నారు.

డబ్బున్న వారికే టీడీపీ టిక్కెట్లు

రాష్ట్రంలో చంద్రబాబు డబ్బు ఉన్నవారికే టిక్కెట్లు కేటాయిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేయడానికి తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి రావాలని కుట్రలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు ఎంత మంది పొత్తులతో వచ్చినా రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. అతి సామాన్య నిరుపేద కుటుంబానికి చెందిన వీరాంజనేయులకు సీఎం వైఎస్ జగనన్న శింగనమల ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారన్నారు. ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు చేసి ఎమ్మెల్యేగా వీరాంజనేయులను ఎంపీగా శంకర్ నారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, వైఎస్సార్ సీపీ నాయకుడు ఆలూరి రమణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచులు పార్వతి, రమీజా, శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎర్రిస్వామి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు పూల నారాయణస్వామి, జెడ్పీ మాజీ సభ్యుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, సాకే నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, నాగేశ్వర రెడ్డి, లలితా కళ్యాణి, కాలువ వెంకటలక్ష్మి, మాబు, కాటమయ్య, సాకే లక్ష్మీనారాయణ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దళితవాడలో 'పల్లె నిద్ర'

రోటరీపురంలోని దళితవాడలో ప్రచారం అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు శనివారం త్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే శింగనమల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

నేడు 'మన ఊరికి మన వీరా'

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మండలంలో మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 7.30 గంటలకు మండలంలోని పెనకచెర్ల డ్యాం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారన్నారు, పెనకచెర్ల, పి.కొత్తపల్లి, కొప్పలకొండ, కేశవాపురం గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన ప్రచారం చేస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం

శింగనమల/గుత్తి: క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దామని సీహెచ్‌సీ సూపర్‌డెంట్ డాక్టర్. చంద్రకళ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంను పురస్కరించుకొని శనివారం శింగనమలలో వైద్య బృందం ర్యాలీ నిర్వహించారు. అలాగే గుత్తిలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెంట్ ఎల్లప్ప, మెడికల్ ఆఫీసర్ విష్ణుమూర్తి ర్యాలీ ప్రారంభించారు. వైద్యులు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు అవసరమైన మందులను ఆస్పత్రిలో ఉచితంగా అందజేస్తామన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

గుత్తి రూరల్: సీఎం జగన్, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని శ్రీపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేసిన జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. నాయకులు మల్లయ్యయాదవ్, మహాలింగ, రమేష్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి లాలునాయక్, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి

గుంతకల్లుటౌన్:/తాడిపతిర అర్బన్: వర్ధంతి సందర్భంగా శనివారం గుంతకల్లు ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. అలాగే తాడిపత్రిలోని టీచర్స్ కాలనీలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవన్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జనం గుండెల్లో జగన్ ఉన్నారు



వైఎస్సార్‌సీపీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: సంక్షేమ పథకాల ప్రదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనం గుండెల్లో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో తాడిపత్రిలో తప్పక వైఎస్సార్‌సీపీ జెండా ఎగురుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని బోగసముద్రం, బుగ్గ, తిమ్మేపల్లి, వెంకటాంపల్లి గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. చంద్రబాబు ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు రావాలంటే అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారని, జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందాయన్నారు. బూటకపు హామీలతో మరోసారి చంద్రబాబు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడని, ప్రజలు ఆయన హామీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగాలంటే మరోసారి జగన్ సీఎం కావాలన్నారు. అప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో కొంతమంది నాయకులు స్వార్థం కోసం పార్టీని వీడుతున్నారని, అదేక్రమంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరుతున్నారని వారు గమనించాలన్నారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, నాయకులు రామేశ్వరెడ్డి, వెంకటరెడ్డిపల్లి పుల్లారెడ్డి, చీమలవాగుపల్లి శ్యాంసుందర్‌రెడ్డి, హరీశ్వరరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మునిరెడ్డి, నాగరాజు, హోటల్‌బాషా, హరివరం నారాయణరెడ్డి, మునెప్ప, శివ నారాయణరెడ్డి, పరమేశ్వరెడ్డి, కొండారెడ్డి, ఆదిశేషు, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ్ ఆచారి

గుత్తి: ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని సీనియర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు కాశీ విశ్వనాథ్ ఆచారి, దీప్తి సూచించారు. పట్టణంలోని స్పెషల్ సబ్ జైలును శనివారం న్యాయమూర్తులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ క్షణికావేశంలో కొందరు తప్పులు చేసి జైలుకు వచ్చి ఉంటారన్నారు. అలాంటి వారు సత్ప్రవర్తనతో మెలిగితే బయటకు వెళ్లే అవకాశముంటుందన్నారు. కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ మహేశ్వరుడు, వార్డెర్లు, కోర్టు, జైలు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తులు సబ్ జైలు వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు.

ఉద్యోగాలకు ఎంపిక

గుత్తి: పట్టణంలోని గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గేట్స్‌లో శనివారం బెంగుళూరుకు చెందిన ఎక్స్‌ఎల్‌ఆర్ కంపెనీ క్యాంపస్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ జయవర్మ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంబీఏ, ఎంసీఏ చదువుతున్న ఐదుగురు ఫైనలియర్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ఎండీ రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ప్లేస్మెంట్ ఆఫీసర్ తస్వీర్ తదితరులు అభినందించారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

పామిడి: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పట్టణ వార్డు ఇన్‌చార్జ్‌లు, అబ్జర్వర్లు, బూత్ కన్వీనర్లు, గృహసారథులకు సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ శనివారం తెలిపారు. సమావేశానికి గుంతకల్ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దిశ-దశ నిర్దేశిస్తారన్నారు. కార్యక్రమానికి పార్టీ సైనికులు హాజరై జయప్రదం చేయాలన్నారు.

సమస్యలు సృష్టిస్తే చర్యలు

గుంతకల్లు రూరల్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని రూరల్ సీఐ మహేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. గుంతకల్లు సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ ఫోర్స్‌తో శనివారం ఆయన మండలంలోని పాతకొత్తచెరువులో ఫుట్ మార్చ్ చేపట్టారు. అనంతరం గ్రామసభను ఏర్పాటు చేశారు. గ్రామంలో ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే పోలీసులకు దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు. రూరల్ ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్తు



14వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

- ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: భావితరాల బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు పడాలన్నా, ఇంటింటికీ సంక్షేమ పథకాల అందాలన్నా మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుంతకల్లు ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 11, 12, 13, 14, 5, 6, 34, 35 వార్డుల్లో వైఎస్సార్ కుటుంబసభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ మరోసారి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సంపూర్ణంగా పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. గుంతకల్లు నియోజకవర్గం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధి జరిగిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ మాత్రమేనన్నారు. బాబూష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్న చంద్రబాబు కూటమికి ఓటుతో గట్టిగా గుణపాఠం చెప్పాలన్నారు. జగనన్న చేసిన మేలును, తన హయాంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పార్టీశ్రేణులను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, కౌన్సిలర్లు నీలావతి, పెద్దవెంకటేశ్వర్లు, రంగమ్మ, సుమోబాష, దర్గాచెన్నమ్మ, వార్డు ఇన్‌చార్జ్‌లు హరినాథరెడ్డి, అహమ్మద్‌బాషా, మున్సిపల్ మాజీ చైర్మన్లు రామలింగప్ప, రామాంజనేయులు నాయకులు మల్లికార్జున శాస్త్రి, హొన్నూర్‌వలి, ఎద్దుల శంకర్, దశరథరెడ్డి, వెంకటేష్, ఎల్లప్ప, వీరేష్, లాయర్ ఆరీఫ్, నాయుడు, ఆయా వార్డుల ముఖ్యనాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ, పోలింగ్‌బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి

యాడికి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని కొట్టాలపల్లెలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మోసకారి చంద్రబాబు మాటలు నమ్మొద్దనానరు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు భోగతి బ్రహ్మానంద రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సాంబశివుడు, రమానందరెడ్డి, ప్రసాద్, ఆదినారాయణ రెడ్డి, మహేశ్వర రెడ్డి,ద్వారక నాథరెడ్డి, చెన్నారెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

తాడిపత్రి అర్బన్: ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకమైందని తాడిపత్రి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల అధికారి రామభూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ భవన్‌లో సెక్టోరియల్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎన్నికల రోజు సిబ్బందికి తగిన సూచనలు చేయాలన్నారు. ఎన్నికల ముందు రోజు సామగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు తదితరాలపై తహసీల్దార్లు, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

శింగనమల: ఎన్నికల నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నెల శ్రీను శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎక్కడైన ఉల్లంఘిస్తే 8919003100 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. శింగనమల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి వాట్సాప్ మొబైల్ నంబరు పని చేస్తుందన్నారు.

ఓటు హక్కు వినియోగంపై బైక్ ర్యాలీ

గుంతకల్లు: ఓటు హక్కు..దేశ బంగారు భవిష్యత్‌కు మార్గమని ఆర్డీఓ వాకా శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాడానికి ఏప్రిల్ 25 వరకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, తహసీల్దార్లు శేషఫణి (గుంతకల్లు), భారతి (గుత్తి), చంద్రనాయక్ (పామిడి) సీఐలు రామసుబ్బయ్య, గణేష్, మహేశ్వర్‌రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఆదినారాయణ, టీపీఓ సత్తార్, ఎస్‌కేపీ డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విధులను సమర్థవంతంగా నిర్వహించండి

గుంతకల్లు రూరల్: ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ శేషఫణి సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, వీఆర్ఏలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకూ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్ ప్రసాద్, ఆర్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

పెద్దపప్పూరు: మండలకేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో శనివారం అధికారులు ఈవీఎం ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించాలనే అంశాన్ని రంగవల్లి ద్వారా కాలనీలోని మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కవిత, ఈఓఆర్డీ కమలాబాయి, ఏపీఎం రవిచంద్ర రాజు, స్వీప్ నోడల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

పామిడి: బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని సొరకాయలపేట వాసి సాదం సుబ్రమణ్యం(54) శనివారం మృతి చెందాడు. గత శుక్రవారం ఆయన పామిడి నుంచి సొరకాయలపేటకు ద్విచక్రవాహనంలో వెళ్తూ పెట్రోల్ బంకు వద్ద వేగం నిరోధించుకోలేక కాలువలోనికి పడి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబసభ్యులు అతడిని బెంగుళూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆయనకు భార్య వెంకటలక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పుట్లూరు/పామిడి: పుట్లూరు మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ ఓబుళరెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి మే 22 వరకూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.150 చెల్లించాలన్నారు. అలాగే పామిడి మండలంలోని మోడల్‌స్కూల్‌లో 2024-25 సంవత్సరానికి ఇంటర్ ప్రవేశానికి ఈ నెల 28 నుంచి మే 22 వరకూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అరుణ శనివారం తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వైభవంగా ఓబులేసుని ఉత్సవం



ఊరేగింపుగా వస్తున్న ఓబులేసుస్వామి

యల్లనూరు: మండల కేంద్రంలోని నరసింహస్వామి దేవాలయంలో వెలసిన ఓబులేసుస్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉత్స విగ్రహాన్ని ఎద్దుల బండిపై ఊరేగించారు. మొట్టమొదటగా శనగల కుటుంబీకులు ఓబులేసుని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. యల్లనూరు నుంచి కోడిమూర్తి, చిలమకూరు, అచ్యుతాపురం మీదుగా బొప్పేపల్లి కొండల్లో వెలసిన ఓబులసుని స్వామి దేవాలయం వరకు భక్తులు నడుచుకుంటూ వెళ్లారు. రాత్రికి స్వామి సన్నిధిలో వాల్మీకులు బస చేశారు. ఆదివారం యల్లనూరు పెద్దమ్మకు బోనాలు సమర్పించారు.

సంక్షిప్త సమాచారం

రేపటి నుంచి చెన్నకేశవస్వామి ఉత్సవాలు

గుత్తి రూరల్: మండలంలోని చెర్లోపల్లి శివారులో కొండపై వెలసిన చెన్నకేశవ స్వామి ఉత్సవాలు ఈ నెల 25 నుంచి నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం రాత్రి స్వామికి పల్లకి సేవ, ఆలయ ఆవరణలో చెక్కభజనలు ఉంటాయన్నారు. 25న సాయంత్రం 5 గంటలకు రథోత్సవం, రాత్రి నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. 26న శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహాలను కొండ నుంచి గ్రామం వరకూ ఊరేగిస్తామన్నారు.

సజావుగా వేలం

తాడిపత్రిటౌన్: మండలంలోని గంగాభవానీ ఆలయానికి సంబంధించిన వేలం సజావుగా సాగింది. ఆలయ పర్యవేక్షణ అధికారి రామాంజనేయులు ఆద్వర్యంలో ఆలయంలో సంవత్సర కాలం పాటు హోటల్ నిర్వహణకు రూ.1.93 లక్షలకు లక్ష్మీ, టెంకాయల విక్రమానికి రూ.4.03 లక్షలకు కమలమ్మ, తలనీలాలు పోగుచేసుకునేందుకు రూ1.32లక్షలకు సల్మాన్ రాజ్ హక్కులను దక్కించుకున్నారు. ఈఓ సుబ్రమణ్యం, సర్పంచ్ హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా విక్రేత అరెస్ట్

గుంతకల్లు: పట్టణంలోని శ్యాంసన్‌పురంలో నాటు సారా విక్రయిస్తున్న మహిళ బోయ నాగలక్ష్మిని అరెస్ట్ చేసినట్లు టూటౌన్ సీఐ గణేష్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్యాంసన్‌పురంలో దాడులు నిర్వహించి నాగలక్ష్మి నుంచి 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు.

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని పడమటిగేరిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒకరిని అరెస్టు చేశామని ఎస్ఐ గౌస్‌బాషా శనివారం తెలిపారు. నిందితుగు పాతకోటకు చెందిన సురేష్‌కుమార్ నుంచి 16 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అతడిపై కేసు న మోదు చేశామన్నారు.

యాడికి: కొంత కాలంగా మండలానికి నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. నిందితుడు నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం సీతమ్మ తాండా గ్రామానికి చెందిన ముడావత్ లక్ష్మానాయక్(33) కుందన కోట గ్రామ సమీపంలో ఉన్న జిల్లా సరిహద్దు వద్ద అరెస్టు చేశామన్నారు. అతడి నుంచి నాటు సారా స్వాధీనం చేసుకున్నామన్నారు.